# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 285 పేజీలు - 6 గురువారం 05 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

**మిగులు విద్యుత్ ఆదాయం వారికే... వంటగ్యాస్ బదులు సోలార్ సిలిండర్ - వినూత్న ఆలోచనలు చేయండి : విద్యుత్శాఖ సమీక్షలో సీఎం**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4** :రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్రెడ్డి విద్యుత్శాఖ అధికారుల్ని ఆదేశించారు. దీనికోసం కొండారెడ్డిపల్లెను పైలట్ ప్రాజెక్టు తీసుకొని, అక్కడి ఫలితాలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి విద్యుత్శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్రోస్, ఉత్తర, దక్షిణ డిస్కంల సీఎమ్డీలు వరుణ్రెడ్డి, ముషారఫ్ ఫారూఖీ, ట్రాన్స్కో జేఎమ్డీ శ్రీనివాసరావు, సింగరేణి సీఎమ్డీ ఎన్ బలరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతుల్ని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. వారి అవసరాలకు ఉచితంగా కరెంటును వాడుకున్న తర్వాత, మిగులు విద్యుత్ను డిస్కంలు తీసుకొని, ఆ ఆదాయాన్ని రైతులకే ఇవ్వాలని చెప్పారు. అలాగే వంటగ్యాస్ సిలిండర్ స్థానంలో సోలార్ గ్యాస్ సిలిండర్ వినియోగం సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని కోరారు. ఇప్పటికే సోలార్ కుక్కర్లు, సోలార్ ఓవెన్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. నీటిని వేడి చేయడానికి సోలార్ సిలిండర్లు వినియోగిస్తున్నారనీ, అలాంటప్పుడు వంటకు ఎందుకు వినియోగించుకోకూడదని ప్రశ్నించారు. దీనివల్ల ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన, పోషక విలువలు ఉన్న ఆహారం అందుతుందని చెప్పారు. దీని సాధ్యాసాధ్యాలపై తక్షణం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటిపై మహిళా సంఘాలకు శిక్షణ అందించి వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు ప్రోత్సహించాలని చెప్పారు.

వివరాలు 2లో

## నిర్ణీత ఫ్రొఫార్మాలో నష్టం వివరాలు పంపండి

**• అందుబాటులో 1345 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు • సిఎస్కు కేంద్ర హోంశాఖ లేఖ**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 04:** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. తెలంగాణలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్లో తక్షణమే పంపాలని కేంద్ర హోమ్ శాఖ సూచించింది. 1345 కోట్ల రూపాయల ఎస్డీఆర్ఎఫ్ నిధులు ఇప్పటికే తెలంగాణ వద్ద అందుబాటులో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. వరదల్లో సాయం చేసినందుకు ఇప్పటికే 12 ఎన్డీఆర్ఎఫ్ దళాలు, రెండు హెలికాప్టర్లు పంపించినట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. ఎస్డీఆర్ఎఫ్ నిధికి కేంద్రం వాటా నిధుల విడుదలకు తక్షణమే వివరాలు పంపాలని కేంద్రం ఆదేశించింది. జూన్లో 208 కోట్ల రూ.ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి రాలేదని ఈ సందర్భంగా కేంద్రం తెలిపింది. ఇది వరకు ఖర్చు చేసిన వాటి యుటీలైజేషన్ సర్టిఫికెట్స్, వరద నష్టం వివరాలు పంపాలని కోరింది. వరద నష్టం వివరాలను ఎప్పటికప్పుడు రోజువారిగా పంపాలని తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కేంద్ర హోంశాఖ కోరింది.



## ధ్వంసమైన రైల్వే ట్రాక్ల పునరుద్ధరణ

**● విజయవాడ-సికింద్రాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4** :ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లా ఇంటికన్నె - కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ భారీగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత దక్షిణ మధ్య రైల్వే అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టారు. దాదాపు 52 గంటల్లో రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేశారు. వరదలతో ధ్వంసమైన రైల్వేట్రాక్ను వెయ్యి మంది వరకు కార్మికులు రాత్రింభవళ్లు శ్రమించి పునరుద్ధరణ పనులు చేపట్టారు. అప్లైన్ మార్గంలో రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా.. డౌన్లో అర్ధరాత్రి వరకు పనులు పూర్తికానున్నాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. అప్మార్గంలో ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా.. దీంతో రైళ్ల రాకపోకలు మళ్లీ ప్రారంభించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.



## సీఎం రేవంత్కు పవన్ ప్రశంసలు

**● హైడ్రా ఏర్పాటుపై హర్షం**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4** : తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.. ఐపిఎస్ రంగనాథ్ సారధ్యంలో హైడ్రా ఏర్పాటు చేసి మంచిపని చేశారంటూ కితాబు ఇచ్చారు.. విజయవాడలో నేడు పవన్ మీడియాతో మాట్లాడుతూ, చెరువులలోనే ఇళ్లు కడితే నీళ్లు ఎక్కడికి వెళతాయని ప్రశ్నించారు.. హైడ్రా ఏర్పాటుతో హైదరాబాద్ లోని చెరువులకు చెర వీడుతుందంటూ వ్యాఖ్యానించారు. అసలు అక్రమ నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటే.. ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. హైడ్రాలాంటివి కచ్చితంగా ఉండాలని అన్నారు. ఎపిలో కూడా అటువంటి వ్యవస్థ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని అన్నారు పవన్ కల్యాణ్.

## వరద బాధితులకు బిఆర్ఎస్ సాయం

**• ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలే ఒకనెల వేతనం విరాళం**

**• పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాలతో నిర్ణయం**

**• సిద్దిపేటలో వెల్లడించిన హరీష్ రావు**



**తొలి అక్షరం/సిద్దిపేట,సెప్టెంబర్4:**రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాలకు పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పంటలు దెబ్బతిన్నాయి.ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ముందుకొచ్చారు.తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు బుధవారం సిద్దిపేటలో మాజీ మంత్రి హరీశ్ రావు విరాళాలను ప్రకటించారు. కాగా, ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యంలో సహాయక చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే.

## హైదరాబాద్లో వరదలు.. కేసీఆర్ మిస్సింగ్..

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4** :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'కనబడుట లేదు'.. అంటూ హైదరాబాద్లో పోస్టర్లు వెలిశాయి. కేసీఆర్ ఫొటోని ముద్రించి ఈ పోస్టర్లను రూపొందించారు. "రెండు సార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో నానా ఇబ్బందులు పడుతుంటే పత్తాలేని ప్రతిపక్ష నేత కేసీఆర్" అని పోస్టర్పై రాసుకొచ్చారు. కాగా ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ఎన్నడూ చూడని వరదల అల్లకల్లోలాన్ని చవిచూసింది.



అయినప్పటికీ ఈ వరదల విలయంపై మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా స్పందించలేదు. ప్రభావిత ప్రాంతాల సందర్శనలకు వెళ్లలేదు సరికదా.. కనీసం సోషల్ మీడియాలోనైనా ఒక ప్రకటన విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో 'కేసీఆర్ కనబడుట లేదు' అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లు ఎవరు అతికించారనే విషయం తెలియరాలేదు. కానీ కేసీఆర్ వైఖరి చర్చనీయాంశమైంది.

## హైడ్రా పేరుతో రూ.20 లక్షల చీటింగ్

**• డికాయ్ ఆపరేషన్లో రెడ్హ్యాండెడ్గా పట్టుకున్న పోలీసులు: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**



# సోషల్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న 6,200 మంది తొలగింపు

**- ఇది దుర్మార్గపు చర్య అంటూ హరీష్ రావు విమర్శలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6,200 మంది పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలును ఏకకాలంలో విధుల నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దీన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మూడు నెలలుగా జీతాలు చెల్లించరు. ఇదేంటని అడిగినందుకు ఉద్యోగాల నుండి తొలగిస్తారు.. ఇదేనా మీ ప్రజా పాలన? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం? అని నిలదీశారు. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగించి వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బతుకులను ఆగం చేశారని మండిపడ్డారు. మరోవైపు మీ నిర్లక్ష్య, అర్థం లేని నిర్ణయం వల్ల వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లు, డీఈవోలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## హైదారాబాద్, వరంగల్ నుండి ఖమ్మంకు పారిశుధ్య కార్మికులు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** వరద ఉధృతి తగ్గుముఖం పట్టినా వెంటనే ఖమ్మలో పూర్తి స్థాయి సహాయ పనులు మొదలు పెడతాము అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలంలో మాట్లాడిన ఆయన శానిటేషన్ కోసం వరంగల్ హైదారాబాద్ నుండి కార్మికులు వచ్చారు అని అన్నారు. విద్యుత్ సరఫరా ఇచ్చాము, భోజనాలు అందిస్తున్నాం. నిత్యావసర వస్తువులు, సరుకులు పంపిణీ కూడా జరుగుతుంది. అలాగే ఫైర్ ఇంజన్‌లను కూడా అందుబాటులో తెపించాము. రోడ్లపై ఇండ్లపై ఉన్న బురద తొలగించాలని ఆదేశాలు ఇచ్చాము. 2 రోజులలో సాధారణ స్థాయి తీసుకొచ్చిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. తక్షణ సహాయం 10 వేలు నగదు వారి అకౌంట్ లో జమ చేస్తోంది. పోలీసులు సిపి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ అద్భుత కృషి చేశారు. జిల్లా వ్యాప్తంగా 7400 పైగా కుటుంబాలకు నష్టపోయినట్లు తాత్కాలిక నిర్ధారణ జరిగింది. ప్రస్తుతం 10 టీమ్‌లతో హెల్త్ టీమ్ వర్క్ చేస్తోంది. ఇంటి ఇంటికి వైద్య చెకప్ జరుగుతుంది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## రెండు రోజులు సెలవులు.. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలంగాణలో ఈనెల 7, 17న సెలవు దినాలుగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 7న గణేశ్ చతుర్థి, 17న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకుంది.హాలీడే క్యాలెండర్ ప్రకారం 16న మిలాద్ ఉన్ నబీకి సర్కార్ సెలవు ఇచ్చింది. కానీ నెలవంక దర్శనం తేదీని బట్టి దాన్ని17కు మార్చినట్లు తెలిపింది. అదేరోజు హైదరాబాద్లో గణేశ్ నిమజ్జనం జరగనుంది. దీంతో 2 కార్యక్రమాల కోసం సెలవు ఇచ్చినట్లయింది.


## భారీ వర్షాలు..ప్రయాణికులకు ఆర్టీసీ గుడ్ న్యూస్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** భారీ వర్షాలతో అతలాకుతలమైన తెలుగు రాష్ట్రాల ప్రజలు ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో హైదరాబాద్–విజయవాడ మార్గంలో టికెట్ ధరలో 10శాతం రాయితీ ఇస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది.రాజధాని, ఏసీ, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపింది. ముందస్తు రిజర్వేషన్ కోసం https://tgsrtcbus.inని సంప్రదించాలని కోరింది. 30 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది.

## మరోమారు గోదావరికి వరదపోటు

**- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**తొలి అక్షరం/భద్రాచలం,సెప్టెంబర్ 4 :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో' భద్రాచలంలో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరధ ఉధృతి పెరుగుతున్నది. నీటి మట్టం 43.1 అడుగులు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. వాగులు, చెరువులు వద్దకు ఎవరు సందర్శకులు వెళ్ల కూడదని, మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నది. కాగా, 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు నీటి మట్టం చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం వర్షాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో వరద పెరిగే అవకాశం కనిపిస్తున్నది.



# అధికారులతో వరద నిర్వహణ కమిటీలెయ్యండి

**- కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండండి- పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించండి - రికార్డు వర్షపాతం, కబ్జాలే వరదలకు కారణం**
**- జలాశయాల్లోని అక్రమ కట్టడాల జాబితాను కలెక్టర్లకివ్వండి - రహదారుల పునరుద్ధరణకు తక్షణ అవసరంగా రూ. 24 కోట్లు మంజూరు : జిల్లా అధికారుల టెలికాన్ఫరెన్స్లో మంత్రి డాక్టర్ సీతక్క**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** వరదల నిర్వహణ కోసం ప్రతి మండలంలోనూ ఒక కమిటీ వేయాలని అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) సూచించారు. భారీవర్షాలు, వరదల కారణంగా కష్టకాలంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి అండగా నిలవాలని ఆదేశించారు. వారికి ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. బుధవారం హైదరాబాద్లోని సచివాల యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగు నీటి సరఫరా శాఖలపై ఆ శాఖ కార్యదర్శి లోకేశ్కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకార్ రెడ్డి, పీఆర్ ఇంజినీరింగ్ ఈఎన్సీ కనకరత్నంతో కలిసి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా



జిల్లా అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల వారీగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టిన పనుల గురించి ఆరా తీశారు. తక్షణం చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. రహదారుల పునరుద్ధ రణ కోసం తక్షణ అవసరంగా రూ.24 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. విపత్తుల సమయంలో ముందస్తుగా అప్రమత్తమయ్యేందుకు ప్రతి మండలంలో ఐదుగురు అధికారులతో ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీలు నియమించాలని సూచిం చారు. ములుగు నియోజవకర్గంలో ఐదుగురు సభ్యుల కమిటీ మంచి ఫలితాలనిచ్చిందనీ, ఇదే విధంగా అన్ని మండలాల్లో ఎంపీడీవో, ఎస్ఐ, ఎమ్మార్వో, స్థానిక అధికారులతో కమిటీలు వేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, వాగులు, కాలువలపై వెలసిన అక్రమ కట్టడాలను గుర్తించి..వాటి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లకు అందచేయాలని నొక్కిచెప్పారు. పెద్దల కబ్జాలతో పేదలు వరదపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయాల కబ్జాలను ఎట్టి పరిస్థితు ల్లో తమ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై మరింత దృష్టి సారించాలనీ, ఓవర్హెడ్ ట్యాంక్లను కచ్చితంగా ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల తాగు నీరు కలుషితమయ్యే ప్రమాదమున్న నేపథ్యంలో క్లోరినేషన్కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కష్టకాలంలో చిత్తశుద్ధితో పనిచేసే సిబ్బందిని గుర్తించి ప్రశంసిస్తామనీ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా కొంత మంది ఉద్యోగులు కొత్త కొత్త డిమాండ్లు తెరమీదకు తేవడాన్ని తప్పుబట్టారు. వరద బాధితుల కోసం ఒక రోజు జీతాన్ని ప్రభుత్వ ఉద్యోగులు త్యాగం చేయడాన్ని అభినందించారు. కొన్ని రోజుల పాటు ఉద్యోగులు శ్రమదానం చేయా లని కోరారు. వర్షాలు, వరదల్లో ప్రమాదవశాత్తు మరణించిన వారి జాబితాను ప్రభుత్వానికి అందించాలని సూచిం చారు. వరదలపై గ్రామాల వారీగా నివేదికలు రూపొందిస్తే వర్షాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవచ్చుననీ, వీలైనంత మేరకు నష్టనివారణ చర్యలు చేపట్టవచ్చునని చెప్పారు.

# నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం

**- ఎవరూ అధైర్య పడొద్దు**
**- ఖమ్మం రూరల్, నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్4:** ముంపు బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, రామన్నపేట దానవాయిగూడెం గ్రామాల్లో, నేలకొండపల్లి మండలంలోని చెరువుమదారం, కట్టుకాచారం రామచంద్రాపురం, సుర్దేపల్లి గ్రామాల్లో పర్యటి ంచి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పిం చారు. రహదారుల మరమ్మత్తులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణ పై అధికారులకు తగు సూచనలు చేశారు. అధికారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, పూర్తి చేయాలన్నారు. సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మునిసిపల్ డిఇ ధరణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే రోజుల్లో తెలంగాణ బిజినెస్ హబ్గా మారబోతున్నదనీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దీనికోసం ఐటీ, పరిశ్రమల శాఖలతో సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమేణా సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలనీ, వివిధ ప్రభుత్వ శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుదుత్పత్తికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అటవీ భూముల్లోనూ సోలార్ విద్యుదుత్పత్తికి చర్యలు చేపట్టాలనీ, ఏటా 40వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సంస్థల్లో దుబారాను తగ్గించాలని సూచించారు. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారచర్యలు చేపట్టాలనీ, నిరంతర విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ సరఫరా విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని కోల్పోవద్దని హెచ్చరించారు. **పునరుద్ధరణ వేగవంతం చేయండి: విద్యుత్శాఖ మంత్రి భట్టి...**యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన సచివాలయంలో విద్యుత్శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరద ముంపు ప్రాంతాల్లో జరిగిన నష్టం, వాటి పునరుద్ధరణ పనులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది సాహసోపేతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో భద్రతా చర్యల విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి, త్వరగా నివేదిక ఇవ్వాలని కోరారు.

## సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయండి

**- కేంద్ర హోంశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరిన బండి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 04:** సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను బుధవారం నాడు బండి సంజయ్ కలిశారు. పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఫ్యాషన్ పెరిగిపోయి, సంప్రదాయ ఉత్పత్తులకు పోటీ పెరిగిపోయిందని, దాంతోపాటు ముడిసరుకు ధరలు పెరగడంతో ఉత్పత్తుల ధర అధికం అవుతుందన్నారు. కనుక ముడిసరుకు ఖర్చులు పెరగడంతో చేనేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని బండి సంజయ్ కోరారు. సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేస్తే, స్థానికంగా వేలాది మంది చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సంప్రదాయ మెషీన్లు కాకుండా, ఆధునిక యంత్రాలు వారికి అందిస్తే.. ఉత్పాదకత పెరుగుతుందని గిరిరాజ్ సింగ్‌కు తెలిపారు. కార్మికులు సాధ్యమైనంత త్వరగా నేత ఉత్పత్తులను అందిస్తూ, అప్పుల బాధ లేకుండా కుటుంబాన్ని పోషించుకుంటారని పేర్కొన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతోపాటు వారి మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. పావలా వడ్డీకే రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనపై గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని.. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నట్లు తెలిపారు. 80 శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి కేంద్ర మంత్రి నిర్ణయం తీసుకుంటారన్నారు.

## హైడ్రా పేరుతో రూ.20 లక్షల చీటింగ్

**- డికాయ్ ఆపరేషన్లో రెడ్హ్యాండెడ్గా పట్టుకున్న పోలీసులు: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**




**తొలి అక్షరం/సంగారెడ్డి,సెప్టెంబర్ 4 :** హైడ్రా పేరుతో రూ.20 లక్షలు చీటింగ్ చేసిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హాను డికాయ్ ఆపరేషన్లో సంగారెడ్డి జిల్లా పోలీసులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ వెల్లడించారు. ఖమ్మం పట్టణ కేంద్రానికి చెందిన బండ్ల విప్లవ్ సిన్హా.. ఏడేండ్లుగా సంగారెడ్డి జిల్లా అమీన్పూర్లో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ.. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్గా పని చేస్తున్నాడు.ఖరీదైన ఇండ్లల్లో ఉంటూ విలాసవంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో అడ్డదారిలో డబ్బులు సంపాదించా లనుకున్నాడు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించగా.. ఆ ప్రాంతంలో ఎక్కువగా నాన్ లోకల్ వారు ఉండి.. ప్రభుత్వ స్థలాల్లో, ఎఫ్టీఎల్, బఫర్జోన్లో ఇండ్ల నిర్మాణాలను చేపట్టినట్టు గమనించాడు.వారిని హైడ్రా పేరుతో బెదిరిస్తే వారి వద్ద నుంచి అధికంగా డబ్బులు వసూలు చేయొచ్చని ప్రణాళికలు వేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతని ఇంటికి సోషల్ వర్కర్ ఆక్టివిస్ట్ అని ఫ్లెక్సీ బోర్డు పెట్టుకున్నాడు. అప్పటినుంచి చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, కుంటలకు ఆనుకొని ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఇల్లు కడితే.. ఆ ఇంటి యజమానులు, బిల్డర్ల వద్దకు వెళ్లి బెదిరించి వారి గురించి పేపర్లో రాయిస్తానని కలెక్టర్, రెవెన్యూ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని భయభ్రాంతులకు గురిచేసి..డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. ఇదే క్రమంలో అతను నివాసముండే సాయివిల్లాస్, ఫ్యూజన్ స్కూల్ వెనకాల అమీన్పూర్ చెరువు నుంచి వచ్చే నాలాకు అనుకొని ఎంసీఓఆర్ ప్రాజెక్టు ఎల్ఎల్పీ పేరుతో ఒక పెద్ద నిర్మాణ సంస్థ విల్లా నిర్మాణాలు చేస్తున్నది.అలాగే, గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్పూర్కు వచ్చి వెళ్ళిన తరువాత అదేరోజు రాత్రి ఎంసీఓఆర్ ప్రాజెక్టు ఎల్ఎల్పీ యజమాని రాజేందర్కు వాట్సాప్ ద్వారా నిందితుడు కాల్ చేసి.. ప్రాజెక్టు పక్కనున్న ఇరిగేషన్ నాలా గురించి కలిసి మాట్లాడాలని చెప్పి.. గతనెల 18వ తేదీ మధ్యాహ్నం పిస్తాహౌస్, అశోక్ నగర్ దగ్గర కలుద్దామని మెసేజ్ చేశాడు. అక్కడ హైడ్రా కమిషనర్ రంగనాథ్తో దిగిన ఫొటోస్ను నిందితుడు చూపించి.. తాను ఆయనకు చాలా దగ్గరని, అమీన్పూర్ గురించి ఏదైనా తననే సంప్రదిస్తాడని చెప్పుకొచ్చాడు. ప్రాజెక్టు జోలికి రావొద్దంటే రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసి.. చివరికి రూ.16 లక్షలు ఇవ్వాలన్నాడు.అనంతరం మళ్లీ గతనెల 25న గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలోని అఫ్రికన్ కాఫీ హౌస్లో బాధితులను నిందితుడు తన పార్టనర్తో వచ్చి కలిశాడు. అడిగిన డబ్బులు ఇవ్వకుంటే పేపర్లో ప్రాజెక్టు గురించి అసత్య ప్రచారం చేయిస్తానని, అదే విధంగా హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. దాంతో ఈనెల 3న రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి, మరొక ఇద్దరు కలిసి నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా ఇంటికి వచ్చి అతను అడిగిన డబ్బుల్లో రూ.2 లక్షలు అడ్వాన్సు ఇచ్చారు. ఇదే సమయంలో డికాయ్ ఆపరేషన్లో ఉన్న టాస్క్ఫోర్స్, అమీన్పూర్ పోలీసులు డబ్బుతో సహా నిందితున్ని పట్టుకున్నారు. క్రైమ్ నెంబర్ 563/2024 సెక్షన్ 308 (5) బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం అమీన్పూర్ పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్కు పంపించారు. ఎవరైనా హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడితే ఆ వ్యక్తుల గురించిన సమాచారాన్ని నేరుగా తన నెంబర్ 8712656777కు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా అయినా సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ మల్లేశం, ఎస్బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో మెడికల్ క్యాంప్: డిఎంఎచ్ఓ డాక్టర్ మురళిదర్

**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్4:** పెద్దవంగర మండలం లోని గ్రామపంచాయతీ కార్యలాయములో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలొ డిఎంఎచ్ఓ డాక్టర్ మురళీధర్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ...అధిక వర్షలాతో సతమాతము కాకుండ సీజనలు వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని గోరువెచ్చని నీటిని సేవించాలి జ్వరాలు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు వినియోగించు కోవాలని అన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.డెంగ్యూ మలేరియా టీపాయిడ్ పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటి చుట్టూ మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి దోమల బెండదా లేకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్,ఎంఎల్ఎచ్పి లు,ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు,పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన తహాశీల్దార్ శ్రీలత, మండల విద్యాశాఖ అధికారి జి.రాము




**తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్4:** భారీ వర్షాల కారణంగా దంతాలపల్లి మండలంలోని దాట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో భారీగా వరద నీరు చేరి పుస్తకాలు మధ్యాహ్న భోజన బియ్యం కంప్యూటర్స్,బ్యాటరీలు ఆఫీస్ ఫైల్స్ పాఠశాల ప్రహరీ గోడ కూలిపోవడం జరిగింది.ఈ పాఠశాలను తహాశీల్దార్ శ్రీలత,మండల విద్యాశాఖ అధికారి జి.రాము,పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణయ్య, సందర్శించడం జరిగింది.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్4:**తొర్రూర్ మండలం ఖానా పురం గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్తింటి హరీష్- సౌమ్య ల ద్వితీయ పుత్రుడు చిరంజీవి విశ్వవ్ సేన్ జన్మదిన వేడుకలలో పాల్గొన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని చిన్నారిని దీవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో సప్లమెంటరీ సూపర్వైజర్ ఫీడింగ్ ప్రోగ్రాం

**తొలి అక్షరం/మంథని,సెప్టెంబర్4:** బుధవారం రోజున మంథని పట్టణంలో సప్లమెంటరీ సూపర్ వైజార్ ఫీడింగ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ గైడ్లెన్స్ ప్రకారం ప్రతి అంగన్వాడి సెంటర్లో ఉన్న అతి తక్కువ బరువు గల పిల్లలను ఎత్తుకు తగ్గ బరువలేని పిల్లలను మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చెకింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఎదుగుదల అంచనా వేయడం ఆకలి నిర్ధారణ పరీక్ష మరియు ఆరోగ్య పరిక్ష చేసి బిడ్డను SSFP కార్యక్రమంలో నమోదు చేసి వాళ్లకు తగిన పోషకాహార చికిత్స ప్రతి అంగన్వాడి సెంటర్లో జరిగేలా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశానుసారం మంథని 1, 3,4,5,7,11,12వ సెంటర్లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మెడికల్ ఆఫీసర్ సృజన్,సి హెచ్ ఓ సంపూర్ణ , ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్,ఆశాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# 88 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

**- పేదలకు రూ.23 లక్షల లబ్ధి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్4:**ప్రయివేటు,కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం బుధవారం పంపిణీ చేశారు.ఖమ్మం నియోజకవర్గానికి సంబంధి ంచి మొత్తం 88 మందికి రూ.23లక్షల మేరకు లబ్ధి చేకూరింది.ఈ సంద్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు.అర్హులందరికీ జాప్యం లేకుండా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు,కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య,కొప్పుల చంద్రశేఖర్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## డెశెట్టి బ్రదర్స్ ఆధ్వర్యంలో చిట్యాల ఎంపిపిఎస్ పాఠశాలలో ఎలక్ట్రిట్ బెల్ బహుకరణ



**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్4:** చిట్యాల గ్రామంలో ఉన్నటువంటి ఎంపిపిఎస్ పాఠశాల కి దేశెట్టి బ్రదర్స్ వెంకటేష్ ప్రశాంత్ ఎలక్ట్రిక్ స్కూల్ బెల్ స్వచ్ఛందంగా మూడు వేయిలు రూపాయలు ఖర్చు పెట్టి బహుమతి అందించడం జరిగింది.పూర్వం ఇదే స్కూల్లో చదువుకున్న స్కూలుకు ఏదో ఒక ప్రతి సంవత్సరం ఏదో ఒక బహుమతి ఇస్తున్నాం దాదాపు ఐదు సంవత్సరలుగా స్కూలుకు ఎన్నో సేవలు చేస్తూ ఈరోజు బహుమతి అందించాము అదే విధముగా ఈరోజు ముందుకు వచ్చి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాకయ్య, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్,నరేష్,ఉపాధ్యాయ బృందం,గ్రామ యువకుడు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాకాసి తండా వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**- మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, సెప్టెంబర్4:** వరద ప్రభావిత ప్రాంతాల్లోనే బీఆర్ఎస్ పార్టీ బంధువుగా నిలచింది. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులంతా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే తిరుగుతూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ఆపదగొన్నవారిని ఓదారుస్తూ సర్వం కోల్పోయినవారికి నిత్యావసర సరుకులు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. వరదబాధిత ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా బంధంపల్లి బీరోలు సహా పలు ప్రాంతాల్లో పర్యటించారు. పార్టీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రజాప్రతినిధులే కాకుండా పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు సహాయ చర్యల్లో మమేకమవుతున్నారు. **ఎవరిని తట్టినా కన్నీళ్లే:** తిరుమలయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా బంధం పల్లి బీరోలు గ్రామాలలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి, బి ర్ స్ పార్టీ తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తమ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ నేతల ఎదుట బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.వరదల్లో సర్వం కోల్పోయామని, కట్టుబట్టలతో రోడ్డుమీద పడ్డామ ని, తినడానికి తిండి, తాగేందుకు నీళ్లు లేవని కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని వాపోయారు. ఎవ్వరూ మనోధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వ మెడలు వంచి సాయం అందించే విధంగా కృషి చేస్తామని కందాల ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న సెంట్రల్ బ్యాంక్ కోపరేటివ్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ వంచర్ల సత్యనారాయణ రెడ్డి బండార్ దేవేందర్ రెడ్డి కొప్పుల శ్రీనివాసరెడ్డి ఏనుగుల శ్రీధర్ లింగమల్ల ఇస్సాక్ ముక్కెర్ల ప్రభాకర్ మోటపల్లి శీను చాగంటి దాస్ కోపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ చామకూరు రాజు కొప్పుల ఉపేందర్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ రెడ్డి తాత రవీందర్ పరికపల్లి చంద్రశేఖర్ పోట్ల జగదీష్ వేల్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద హెచ్చరిక బోర్డులు లేక గొయ్యిలో పడినట్టు టు విల్లర్ ఇద్దరికీ గాయాలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్4:** గత మూడు రోజుల్లో కురిసిన వర్షాలకు ప్రభుత్వ యంత్రాంగం ఎంతో జాగ్రత్తలు తీసుకొని వరద బాధితులకు భరోసా కల్పించవలసిన స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహించటం వల్ల సుబ్లేడ్ మాదిరిపురం మధ్య పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు వద్ద భారీ గేట్లు ప్రమాదక హెచ్చరికలు పెట్టకపోవడంతో రఘునాథపాలెం గ్రామానికి చెందిన నీరుడు గోవర్ధన్ చిన్నబోయిన సాయి ఇద్దరు వ్యక్తులు నేరుగా వచ్చి రోడ్డు తెగిన గుంటలో పడిపోయారు దీంతోఒకరి పరిస్థితి విషమంగా ఉంది దీని కారణం పంచాయతీ కార్యదర్శి స్థానిక అధికారులు అంటున్నారు.పదేపదే స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని చెప్తుంటే అధికారులు నిర్లక్ష్యం ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయి ఇకనైనా చెరువు కట్టలు వాగులు కోతకు గురైనచోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని ప్రజలు కోరుతున్నారు



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- గ్రామాలలో కూలిన గృహాలను ప్రభుత్వం తిరిగి నిర్మించాలి**

**- మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**



**తొలి అక్షరం/ దంతాలపల్లి, సెప్టెంబర్4:** దంతాలపల్లి మండల కేంద్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను వర్షానికి కూలిపోయిన గృహాలను బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ....గత మూడు రోజులుగా ఎడతెరిపు లేకుండా కురుస్తున్న అకాల వర్షాలతో జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.అకాల వర్షంతో పత్తి మరియు వరి, మిర్చి పంటలు పూర్తిగా అకాల వర్షానికి నీట మునిగి ఇసుక మేటలు కట్టడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ఒక్కొక్క ఎకరానికి రైతులకు పంట నష్టపరిహారం పదివేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గం పై పూర్తిస్థాయిలో అవగాహన లేక అధికారులను అప్రమత్తం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గంలో ఎన్ని ఎకరాలలో పంట నష్టం జరిగింది అనే విషయంపై ఇప్పటికి కూడా క్లారిటీ లేదు అని అన్నారు.జిల్లాకు సంబంధించిన ఉన్నత అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.అకాల వర్షానికి గ్రామాలలో ఉన్న పాత ఇల్లు, గుడిసెలు కూలి ప్రజలు నిరాశ్రయులు అయ్యారని వారికి నూతన గృహాలు నిర్మించి ప్రభుత్వం ఆదుకొని వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి,మండల కోశాధికారి చిన్నాల ప్రవీణ్ కుమార్,యు మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం సాయికుమార్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సరి రెడ్డి రాణి రెడ్డి,నాయకులు ఎల్లు దిలీప్ రెడ్డి,ఓర్రే ఉమేష్ యాదవ్,పెందోట బ్రహ్మంలు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు మిర్చి తోటలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, సెప్టెంబర్4:** తిరుమలాయపాలెం మండలంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు. మిర్చి తోటలను రోడ్లను ఇస్లావత్ తండా ఆకేరు బ్రిడ్జి ను బి ఆర్ ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరిశీలించడం జరిగినది. తనంతరం మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరికి అండదండగా ఉంటామని ఎవరో చింతించొద్దని పంట పొలాలు పోయిన వారికి మనోధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న,గూగుల్ రాంబాబు, ఇస్లావత్ కోటి,లక్ష్మిని,మంచా నాయక్,చావ వేణు, చామకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**- నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

**- జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్4:** రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి అన్నారు.బుధవారం తొలి అక్షరంతోఆయన మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా కురిసిన వర్షాల వల్ల రైతులకు చెందిన పలు పంటలు దెబ్బతిన్నాయని, పంటలను పరిశీలించడానికి ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాబాద్ పర్యటనలో భాగంగా రైతులకు నష్టపరిహారం సర్వే చేపట్టి ఆదుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సర్వేను సైతం చేపడుతున్నట్లు, రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## వంటలు నాణ్యత లేకుంటే చర్యలు తప్పవు

**- బీసీ హాస్టల్ మోడల్ స్కూల్ మధ్యాహ్నం భోజనం**

**ఆకస్మిక తనిఖీలు: తహసిల్దార్ నాగరాజు**





**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్4:** నర్సింహుల పేట మండలంలోని బిసి బాయ్స్ హాస్టల్ ని తనికి చేయనైనది. టిఎస్ మోడల్ స్కూల్ లోనీ మౌలిక వసతులను పర్యవేక్షించి మధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యమైన పిల్లలకు భోజనం పెట్టాలని ఆయన అన్నారు లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.పిల్లలతో కలిసి భోజనం చేస్తు బీసీ హాస్టల్ లో పలు సమస్యలపై వార్డెన్ సమస్యలపై అడిగి పిల్లలు ఎంతమంది ఉన్నారు ఎంతమంది స్కూల్ కి వెళ్తున్నారు అని పలు రికార్డులు కూడా పరిశీలించారు ప్రతిరోజు హాస్టల్ లో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. వర్షాకాలం ఉన్నది కావున బడిపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని బయటకు వెళ్లకుండా గేటు వేయించాలని ఆయన సూచించారు.మండల తాసిల్దార్ సిహెచ్ నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఏ ప్రేమ్ కుమార్ యంపిడిఓ కె.మాధవీ పాల్గొన్నారు.

# ప్రకృతి వైఫల్యంతో కురుస్తున్న వర్షాల వల్ల విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలి

**- ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్1:** గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా ప్రకృతి వైఫల్యంతో కురుస్తున్న వర్షాల కారణంగా వాటినీ దృష్టిలో పెట్టుకొని విద్య సంస్థలకు సెలవు ప్రకటించాలని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితులలో పాఠశాలలకు తీసుకెళ్లే పిల్లల తల్లిదండ్రులు అనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు.స్కూల్ కి వెళ్ళాక సెలవు ప్రకటించడం వల్ల వర్షాల కారణంగా పిల్లల అనారోగ్యాల బారినపడే అవకాశాలు ఉన్నాయి హెచ్చరించారు.కావున విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తే బాగుంటుందని సిఎం కి విజ్ఞప్తి చేశారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం ఎందుకు సరైన నిర్ణయాలు తీసుకోకపోలేకపోతున్నారని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక పాఠశాలకు సెలవు ప్రకటించడం ఆనందదాయకమని అన్నారు.అందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరారు.అదేవిధంగా ఈ ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకొని గ్యాస్ సిలిండర్ల సరైన సమయానికి రాలేకపోయినందుకు చింతిస్తున్నాం అని అన్నారు. వినియోగదారులు అర్థం చేసుకుంటారని గ్యాస్ వినియోదారులు సహకరించాలని కోరారు.

# కూడు లేదు..గూడు లేదు

**- దిక్కుతోచని స్థితిలో రావిరాల వరద బాధితులు**
**-కట్టుబట్టలు తప్ప ఇంకేం దక్కలే తిందామంటే తిండిలేదు - అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని అరిగోస పడ్తున్న రావిరాలవరద భాదితులు**









**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్4:** మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలతో రాజులకొత్తపల్లి చెరువు తెగి నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకున్నది.ఇలా వరద సృష్టించిన బీభత్సంతో గ్రామంలో ప్రతి ఇంట్లోకి నడుము లోతు నీళ్లు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఫలితంగా గ్రామంలో ఐదుఇండ్లు నేలమట్టమయ్యాయి. 25ఇండ్లుపాక్షికంగా దెబ్బతిన్నాయి.ఇండ్లు కూలి ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా నీటిపాలయ్యాయి. 72 ఇళ్లలోకి నీరు చేసి బియ్యం బస్తాలు, పంటల సాగు కోసం తెచ్చి పెట్టుకున్న ఎరువుల బస్తాలు తడిసిముద్దయయ్యాయి.అంతేగాక 92 గొర్రెలు, ఆటో, 2 ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ వరద నీటిలో కొట్టుకపోయాయి. ప్రస్తుతం ట్యాంకర్తో ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తక్షణ సహాయం కింద 72 కుటుంబాలకు ఇంటికి 10 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఆ సాహయం కంటి తుడుపు చర్యే అంటున్నారు బాధితులు , ఎవ్వరినీ పలకరించిన కన్నీటి దారలే అయినా వారు నిలువడానికి నిడలేక పడుకోవటానికి పక్కలేక న్నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వరద బాధితుడు కడా రి వీరయ్య కు చెందిన 80 గొర్లను సాదుకుంట జీవన సాగిస్తూ బతుకుతున్న. వరద వచ్చి ఇళ్లు మొత్తం ఆగమైంది. మా నాన్న చనిపోయి నెల రోజులు మాత్రమే అయింది. మాసికం ఖర్చుల కోసం తెచ్చి ఇంట్లో దాచుకున్న రూ.60 వేల కొట్టుకపోయినయ్. నా జీవనాధారమైన 40 గొర్లు వరద ప్రవాహంలో పోయినయ్. నేను, నా పిల్లలు జీవనాధారం కోల్పోయాం. ఇప్పుడు నేనేం చేయాలె. ఎట్ల బతుకాలే కన్నీటి పర్యంతమయ్యాడు, ఒక్కసారిగా వాన వచ్చి ఇంటిని ముంచింది. వరదలో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ నీళ్లలో మునిగిపోయాయి. మాది చాలా పేద కుంటుంబం. నీడ కో సం ఏదో చిన్నగా కట్టుకుని ఉంటున్న. మాయదారి వాన వచ్చి మమ్ముల ఆ గం చేసింది. ఆ రోజు రాత్రి ప్రాణాలు పైపైనే పోతాయనుకున్నా. తెల్లారేసరికి ఇగ నేను బతికంటనో లేదోఅనుకున్నా. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికుతున్నఇప్పుడుతిందామంటే తిండిలేదు ఉందామంటే ఇల్లు లేదు మరో వరద బాధితురాలు సురుగురి ఎల్లమ్మ, తన గోడు వెళ్లబోసుకున్నారు.ఇల్లంతా కూలిపోయింది నాకు ముగ్గురు బిడ్డలు, ఒక కొడుకు. అందరి పెళ్లిళ్లు అయి వేర్వేరుగా ఉంటాన్రు. నా కొడుకు హైదరాబాద్లో ఉంటాండు. నాకు మోకాళ్ల నొప్పులుంటే నా కొడుకు పట్నంల ఆపరేషన్ చేయించిండు. మొన్ననే పట్నం నుంచి ఇక్కడికి వచ్చిన. మొన్న రాత్రి ఒక్కసారిగా ఇంట్లకు నీళ్లచ్చినయ్. పక్కింటోళ్లు వచ్చి నన్ను తొందరతొందరగా ఇంట్లో నుంచి బయటకు తీసుకొచ్చిళ్లు. కొంచెం సేపటికి నా ఇళ్లు మొత్తం కూలిపో యింది. ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు పూర్తిగా కరాబయ్యాయి. ఉండేటందుకు ఇళ్లు లేదు. ఎవ్వలు బుక్కెడు బువ్వ పెడుతే అక్కడే తింటున్నా అక్కడేపడుకుంటాన.మరో బాధితురాలు చిప్ప నర్సమ్మ, ఇలా ఎవ్వరినీ పలకరించిన కన్నీరే తప్ప వారికి వేరే మార్గం లేదు.ఇది ఇలా ఉండగా చెరువుకు గండి పడి చెరువు ఆయకట్టు కింద వందలాది ఎకరాలు ఇసుక మేటలు వేసి పంట పండే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఎంపీ ఎమ్మెల్యే పర్యటించారు తప్ప ప్రభుత్వం పరంగా పరిహారం అందించిన పాపాన పోలేదు కనీసం పునరావాసం కేంద్రం ఏర్పాటు చేయలేదని భాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా రావిరాల వరద బాధితులకు పరిహారం అందేది ఎప్పుడో గూడు నిలబడేది ఎన్నడో వస్తున్నారు పోతున్నారు మీకు అది చేస్తాం ఇది చేస్తాం అంటున్నారు తప్ప వారు మాకు గూడు నిలబెట్టేది ఎప్పుడో మేము కంటినిండా నిద్ర పోయే ది ఎలాగో తెలియటం లేదు అని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

---

# మొద్దులగుడం గ్రామంలోని గొల్ల బజార్ వరద బాధితులను ఆదుకోవాలి

**- తక్షణమే వరద బాధితులకు ప్రతి ఇంటికి 30 చొప్పున మంజూరు చేయాలి**
**- ఇల్లు కూలిపోయిన ప్రతి పేదవారికి ఇందరమ్మ ఇల్లు కట్టించాలి**
**- సిపిఎం పార్టీ మండల నాయకులు కట్ల కృష్ణయ్య**




**తొలి అక్షరం/కురవి,సెప్టెంబర్4:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మొద్దులగుడం గ్రామంలోని గొల్ల బజారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కట్ల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురిసాయి,అందులో భాగంగా కురవి మండలం మొద్దులగూడెం గ్రామం గొల్ల బజారులో ప్రజలు తమ ఇండ్లలోకి నీళ్లు వచ్చి ఇండ్లను కోల్పోయి, నిత్యవసర సరుకులు,సర్టిఫికెట్లు, కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు., ప్రజలు నిత్యవసర సరుకుల కోసం ఎదురుచూస్తున్నారు , కనీసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ గ్రామాన్ని పట్టించుకున్న పరిస్థితి లేదు, కావున తక్షణమే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారు మరియు అధికారులు మొదలుగూడెం గ్రామంలోని గొల్ల బజారును సందర్శించి నష్టపోయిన ప్రజలందరికీ తక్షణ సహాయం కింద ప్రతి ఇంటికి 30 వేల రూపాయలు, నిత్యవసర వస్తువులు, మరియు ఇందిరమ్మ పథకంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టియాలని సిపిఎం పార్టీ నుంచి డిమాండ్ చేశారు. తక్షణమే మొద్దులగూడెం గ్రామంలోని గొల్ల బజార్ ని ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంధసిరి జ్యోతిబసు,వీరేందర్,మహేష్,లక్ష్మి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వరద బీభత్సానికి కోళ్ల ఫారాలను ముంచెత్తిన వరద

**- రెండు కోళ్ల ఫారం లో 10వేల కోళ్లు మృతి - భారీగా నష్టం వీదినపడ్డ కోళ్ల ఫారం రైతులు**









**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్4:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోళ్ల షెడ్డులోకి వరద భారీగా రావడంతో రెండు కోళ్ల ఫారం లో కోళ్ల షెడ్ లో ఉన్న సుమారు పది వేల కోళ్లు నీట మునిగి చనిపోయిన వీటి విలువ సుమారు 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచ .కాకరవాయి గ్రామనికి చెందిన కొత్తపల్లి కృష్ణయ్య కొత్తపల్లి సురేష్ పక్క పక్కనే కాకరవాయి గ్రామ సమీపంలో గత ఐదు సంవత్సరాల క్రితం సోలిపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 108లో ఆరు గుంటల స్థలం ఇద్దరూ 12 గుంటలు కొనుగోలు చేసి సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో భూమి కొనుగోలు చేసి షెడ్డు వేసి బాయిలర్ కోళ్ల పెంపకం తో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోళ్ల షెడ్డులోకి వరద భారీగా రావడంతో రెండు కోళ్ల ఫారం లో కోళ్ల షెడ్ లో ఉన్న సుమారు 10 వేల కోళ్లు నీట మునిగి మృత్యువాత పడ్డాయి వీటి విలువ సుమారు 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఈ స్థాయి వరద చూడలేదని, ఎప్పుడు వరదలు వచ్చినా కొంత మేరకు నష్టం జరిగేదని కోళ్ల ఫారం యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరద ఒక్కసారిగా కోళ్ల ఫారంలోకి రావటంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. మూడు పక్కల నీరు రావటంతో ఎటు వెళ్లలేని పరిస్థితి తలెత్తిందని యజమానులు చెప్పారు. వరద ఉద్ధృతికి ఒక్క కోడి కూడా బతకలేదని, భారీ నష్టం జరిగిందని యజమానులు చెబుతున్నారు. ఫారంలో నిలిచిపోయిన నీటిని బయటకు తరలిస్తున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం నుండి ఆదుకోవాలని కొత్తపల్లి కృష్ణయ్య కొత్తపల్లి సురేష్ లు వేడుకుంటున్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

**- వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్**




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్4:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కే రవిచంద్రన్ ఆదేశాల మేరకు వాసవి క్లబ్స్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో స్థానిక సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 34 యూనిట్ల బ్లడ్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ గౌరీ శంకర్ మాట్లాడుతూ... రక్తదానం మరొకరికి ప్రాణమా అవుతుందని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారోత్సవాల సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ఓం లో ఉన్న అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పుస్తకాలు, అనాధాశ్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేయడం జరిగింది అని తెలిపారు. సాయి మల్టీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వరూప్ కుమార్ రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు బిజ్జాల అనిల్ కుమార్ , ప్రధాన కార్యదర్శి చౌడవరపు రాము, వాసవి క్లబ్ సరస్వతి తొర్రూర్ అధ్యక్షులు మచ్చ సోమయ్య వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ కేసిజిఎఫ్ అన్నపూర్ణ తొర్రూర్ అధ్యక్షులు మచ్చా సురేష్ వాసవి క్లబ్ కపుల్స్ తొర్రూర్ అధ్యక్షులు కొమరవెల్లి లింగమూర్తి వాసవి క్లబ్ వనిత తోరూర్ అధ్యక్షులు దారం గాయత్రి వాసవి క్లబ్ చత్రపతి శివాజీ యూత్ తొర్రూర్ అధ్యక్షులు దాస సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/చెన్నరావుపేట,సెప్టెంబర్4:**చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పున్నం రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించినాడు వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెసు పార్టీ తరపున 50 కేజీల బియ్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నరసయ్య మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నన్నే బోయిన రమేష్ మండల మహిళా అధ్యక్షురాలు బండి పద్మగ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు లక్కరాజు,ఎనగందుల జయేందర్ రెడ్డి, కోల విజయ్ ,జట్టబోయిన వీరభద్రయ్య ,మెంతుల రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లు జల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చాక్ పీస్ పై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రం చిత్రీకరణ

**తొలి అక్షరం/చెన్నావుపేట,సెప్టెంబర్4:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో పనిచేస్తున్న కాచవరపు సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాక్పీస్ పై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రము చిత్రీకరణ చేశారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని. హ్యాపీ టీచర్స్ డే తెలియజేస్తూ తన మైక్రో ఆర్టిస్టుతో చిత్రీకరణ చేయడం జరిగింది. అద్భుతంగా చిత్రీకరణ చేయడం పట్ల ఉపాధ్యాయురాలిని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డిలు అభినందించారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దాతృత్వంను చాటుకున్న మాలమహానాడు

**- వరదల్లో మృతి చెందిన దళిత కుటుంబానికి చేయూత**

**- ప్రభుత్వం మృతురాలికి ఎక్స్ గ్రేసియాప్రకటించాలి**

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్4:** మహబూబాబాద్ జిల్లా,నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామంలో తీవ్ర వర్షంతో వరదల్లో ప్రాణాలు కోల్పోయిన దళిత కుటుంబానికి మాలమహానాడు ఆధ్వర్యంలో చేయూత నిచ్చి తమ దాతృత్వంను చాటుకున్నారు.బుధవారం గ్రామంలో నేలమట్టమైన ఇళ్ళు,ఇసుక దిబ్బలుగా పొలాలు,కొట్టుకుపోయిన పశువులు పరిశీలించి వరదల్లో మృతి చెందిన దళిత మాల కుటుంబానికి చెందిన దాసరి సాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఆ కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు మాల మహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం దాతలు ముందుకు వచ్చితక్షణమే ఆదుకోవాలనికోరారు. మృతురాలి కుటుంబానికి పది లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇటీవలే విపరీతమైన వర్షాలతో మహబూబాబాద్ జిల్లా రావిరాల గ్రామంలో చెరువు తెగిపడి గ్రామంలోకి అర్ధరాత్రి వచ్చిన వరదకు గ్రామమంతా అతలాకుతలమై తీవ్ర నష్టాలకు గురైందని ఇట్టి విషయాన్ని జాతీయమాల మహానాడు కార్యధర్శి అశోద భాస్కర్ రాష్ట్ర కమిటీ దృష్టి కి తీసుకురాగా, ఆగ్రామాన్ని నేడు సంఘ నాయకులతో కలిసి కూలిపోయిన ఇండ్లను, ఇసుక దిబ్బలుగా ఉన్న పొలాలను, దళిత మాదిగ కుటుంబాలను పరామర్శించి ఓదార్చాడం జరిగిందన్నారు. కూలిపోయిన ఇండ్లకు పక్కాగృహాలు,పంటష్టం, పశునష్టం అందజేయాలని,ప్రతి కుటుంబాని కదిలిస్తే కన్నిటిదారలే మిగిలినాయని అవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంవెంటనే ఆర్థిక సాయం అందజేసి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, మండల అద్యక్షులు కారం ప్రశాంత్, బాణాల సంజీవ, ఆరెఐలయ్య, శ్రీకాంత్,చింత మళ్ళ నిఖిల్,కారం ఉప్పలయ్య, ఆరె వీరయ్య, మండల సుధాకర్లు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషి

**- నాసిరక చెరువు కట్టలను మరమ్మతులు చేపిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు - నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్4:** తొర్రూర్ మండలంలోని వివిధ గ్రామాల చెరువు కట్టలను పరిశీలించి నాసిరక కట్టలను గుర్తించి మరమ్మతులు చేపిస్తు చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు అందులో భాగంగా మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో స్థానికుల సూచన మేరకు ఇరిగేషన్ శాఖ సిబ్బంది బుధవారం చెరువు కరకట్ట మరమ్మతు కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... చెరువులు కర్షకుల కల్పతరువులని, ఆయకట్టుకు ఆయువుపట్టు చెరువులని తెలిపారు. చెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు ప్రమాదం అంచున ఉన్నాయని, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు వంకల పాలవుతుందని తెలిపారుచెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య పంచాయతీ కార్యదర్శి కోల ప్రభు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు ఓబిసి కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ నాయకులు కొమ్ము సోమన్న కొమ్ము ప్రభాకర్ కొమ్ము కృష్ణ కొమ్ము మల్లేష్ వీఆర్ఏ వెంకన్న గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులకు అన్నదానం

**- వరద బాధితుల పట్ల ఔదార్యం చాటుకున్న జల్లేపల్లి పాత తండా యువకులు**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్4:** రాకాసి తండా వరద బాధితుల పునరావాస కేంద్రంలోని బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు.తిరుమలాయ పాలెం మండల పరిధి లోని జల్లేపల్లి పాత తండా కు చెందిన గుగులోత్ గుగులోత్ వీరన్న ఏనుగంటి యాకయ్య గుగులోత్ రమేష్ గుగులోత్ అశోక్ గుగులోత్ రమేష్ గాదరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద ప్రభావంతో కొట్టుకుపోయిన రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఉంటున్న 300 మంది కి కాలే కడుపులతో పట్టెడన్నం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు మేమున్నామంటూ భరోసాఇస్తు వారికి అల్పాహారంతో పాటు రెండు పూటలా కడుపునిండా కమ్మని భోజనం పెట్టి ఆకలి తీరుస్తున్నారు.పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికే కాదు.. వారి బంధువులకు..కూడా కడుపునిండా భోజనం పెట్టి మానవత్వం చాటుకున్నారు. గుగులోత్ వీరన్న మాట్లాడుతూ వరద ప్రహానికి గురైన రాకాసి తండా ప్రజలకు మా జల్లేపల్లి పాత తండా యువకులు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమం రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య ఏపీఎం అలివేలుమంగా రాకాసి తండా స్పెషల్ ఆఫీసర్ ఏ సి డి పి ఓ ఉదయశ్రీ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ అంగన్వాడీ టీచర్ ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

**- మట్టి గణపతులను పూజించండి కాలుష్యాన్ని నివారించండి**

**- తొర్రూర్ ఎస్సై గొల్లమూడి ఉపేందర్**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్4:** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలిసితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్యానికి గురై జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు మర్సకట్ల అనిల్, టీయూడబ్యూజే 143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రజలకు ఆహ్వాన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజేష్ చరణ్ రాజు సాయి ఓంజీ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జల్లేపల్లి రాకాసి తండా గ్రామాలలో హెల్త్ క్యాంపులు

**- అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది**




**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, సెప్టెంబర్4:** వర్షాకాలం వచ్చేసింది. ఇటీవల దంచికొడుతున్న వానలకు వరద ప్రవాహానికి గురైన రాకాసి తండా ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు రోగాల బారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది.వానకాలమంటేనే వ్యాధుల సీజన్. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వాతావరణం మొత్తం మారిపోయింది. చల్లగా ఉంటున్నది. గుంతల్లో నీరు నిలిచిన ప్రదేశాలతో పాటు మురుగు కాల్వల్లోనూ దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువవుతుంది. ముఖ్యంగా కలుషిత నీరు తాగడం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా రోడ్ల మీద ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. దీంతో వరద ప్రభావానికి గురైన రాకాసి తండా ప్రజలకు పునరావస కేంద్రం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల దాసుకుంటున్న ప్రజల కొరకు ప్రకాష్ తండా జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య సిబ్బంది ఏర్పాటుచేసి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య ఏ సి డి పి ఓ ఉదయశ్రీ ఏపీఎం అలివేలు మంగ పి హెచ్ ఎన్, నిర్మల జ్యోతి,ఎం ఎల్ హెచ్ పి, నాగవేణి, ఏఎన్ఎం లు పాకలపాటి వినయ్ కుమారి సీత, సుగుణ, అనిత అంగన్వాడీ టీచర్ ఎస్ పద్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశం దాటిన స్వదేశం పై తగ్గని మమకారం

**- పేదరిక నిర్మూలనకు విద్యాభ్యృద్ధితోనే సాధ్యం**

**- ఇంపాక్ట్ తో కలసి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్‌లు**

**- ప్రశంసలు అందుకుంటున్న మరిపెడకు చెందిన ఎన్ ఆర్ ఐ గంట్ల సుదర్శన్ రెడ్డి**





**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్4:** గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో విద్యాభివృద్ధితోనే పేదరికం నిర్మూలన జరుగుతుందని బలంగా నమ్మిన ఓ ఎన్ఆర్ఐ దేశం దాటిన తను మాతృదేశంపై మమకారంతో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన గంట్ల సుదర్శన్ రెడ్డి ఉద్యోగరీత్యా లండన్ తదితర దేశాల్లో స్థిరపడినప్పటికీ దేశంపై మమకారంతో స్థానిక విద్యార్థుల్లో సైతం విదేశీ విద్య విదేశీ ఉద్యోగం సంపాదించి ఉన్నతమైన స్థానాల్లో రాణించాలన్న సంకల్పం పెట్టుకొని ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు మోటివేషనల్ తరగతులను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.ఈ సందర్భంగా ఇంపాక్టాతీయ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు,డాక్టర్ ఆదినారాయణ రెడ్డిల ఇందులో ఇంపాక్ట్ ట్రైన్ ది ట్రైనర్ 165 బ్యాచ్ లో మెరుగైన శిక్షణ పొంది మెరిట్ ట్రైనర్ గా నిలిచారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ విశ్వనాథంతో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.నా బడి నా ఊరు నా దేశం అనే నినాదంతో రాష్ట్రంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన మెలకువలు నేర్పిస్తూ ఉజ్వల భవిష్యత్తుపై వారి అడుగులు పడేలా తీర్చిదిద్దాలన్నదే తన అంతిమ లక్ష్యమని ఈ గంట్ల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.



# ఐవైసి ఏపిపి మెంబర్ షిప్ గురించి వివరించి ప్రచారం

**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్4:** యూత్ ఎలక్షన్స్ లో భాగంగా బుధవారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట అమృతండా లో ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగలి వెంకట్ రెడ్డి ల సహాయ మేరకు యూత్ సభ్యులందరికి ఐవైసి ఏపిపి మెంబర్ షిప్ గురించి వివరించి ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్ మండల యూత్ నాయకుడు సాయి అమృతండా మాజీ ఉపసర్పంచ్ వెంకన్న బోడ ప్రవీణ్ బోడ కృష్ణ బానోత్ విజయ్ బోడ నవీన్ తేజావత్ తిరుపతి సతీష్ రాంబాబు వెంకన్న యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు సహాయక చర్యలు అందించాలి

**- భారీ వర్షాలు,వరదల వల్ల నిరాశ్రయులైన బాధితులకు మనోధైర్యం నింపిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),సెప్టెంబర్4:** పారిశుద్ధ్యం, వైద్యం, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.బుధవారం మరిపెడ మండలం పురుషోత్తమయి గూడెం, బాలిని ధర్మారం, సీతారాం తండ, ఉల్లేపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయి లో విస్తృతంగా పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్.బుధవారం మరిపెడ మండలం బాలిని ధర్మారం లో (30) కుటుంబాల గృహాలులను సందర్శించి, జరుగుతున్న, సహాయక చర్యలు, ఇంటింటి సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సీతారరాం తండా లో పరిశుభ్రత, వైద్య శిబిరాల నిర్వహణపై అధికారులకు తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు.సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.త్రాగునీరు, భోజనం వసతి కల్పించారు, బాధితులతో స్వయంగా మాట్లాడుతూ అందుతున్న సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఊల్లేపల్లి గ్రామం లో చేపడుతున్న సర్వే, బాధితులకు అందిస్తున్న సేవలను మరింత వేగంగా అందించాలని, వారి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్యం, సానిటేషన్, వైద్య శిబిరాలు, రహదారుల మరమ్మత్తులు,తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రతినిత్యం పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు.ఈ పర్యటన లో రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, డి ఆర్ డి ఓ పి డి మధుసూదన రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,తహసిల్దార్ సైదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు నిత్యవసర వస్తువులు దుప్పట్లు పంపిణీ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్4:** రెడ్ క్రాస్ వారి సహాయంతో రావిరాల వరద బాధితులకు నిత్యవసర వస్తువులు దుప్పట్లు పంపిణీ ఆగస్టు 31వ నుంచి సెప్టెంబర్ ఒకటిన నాడు సంబంధించిన అత్యధిక వర్షపాతం వలన రావిరాల గ్రామం నెల్లికుదురు మండలం చెరువుల తెగి ఊరు మొత్తం ముంపు గురై, ఎస్సీ కాలనీ బీసీ కాలనీ పూర్తిగా నీటి తో నిండి పలు కుటుంబాలు వరద ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. సదరు వరద బాధితులకు రెడ్ క్రాస్ తరఫున పి వి ప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ నెహ్రూ నాయక్ కోశాధికారి శ్రీ మాధవ పెద్ది వెంకటరెడ్డి లు నిత్యవసర వస్తువులు దుప్పట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో జినుగు మరియన్న మండల ప్రత్యేక అధికారి, కె రాజు తాసిల్దార్ నెల్లికుదురు, బాలరాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నెల్లికుదురు, డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి, మండల సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సినీ తారల విరాళాలు

## - అత్యధికంగా రెండుకోట్లు ప్రకటించిన ప్రభాస్



రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదల నేపథ్యంలో తెలుగు సినీ పరిశ్రమ నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. జూ. ఎన్టీఆర్‌తో ప్రారంభమైన ఈ సాయం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే మంగళవారం రోజున జూ. ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్దు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించిన ఇషయం తెలిసిందే. తాజాగా బుధవారం మెగాస్టార్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెరో రూ.50 లక్షల సాయం ప్రకటించగా, అదేబాటలో అల్లు అర్జున్ కూడా తనవంతుగా రెండు రాష్ట్రాలకు రూ.50 లక్షల చొప్పున సాయం ప్రకటించారు. ఇక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ కోటి చొప్పున రెండు కోట్ల విరాళం ప్రకటించి తన సేవాగుణాన్ని మరో సారి చాటుకున్నాడు. అదే విధంగా కమెడియన్ అలీ ఆంధ్రప్రదేశ్‌కు రూ.3 లక్షలు, తెలంగాణకు రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షల విరాళం ప్రకటించారు. కోట శ్రీనివాసరావు లక్ష సాయం ప్రకటించారు.



# శరవేగంగా గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ షూటింగ్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి అధిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన లుక్ పోస్టర్స్ మంచి స్పందనను రాబట్టుకోగా తాజాగా ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. అయితే.. ఈసినిమాలో ఇప్పటివరకు హీరోయిన్‌ను ఇంకా ఎంపిక చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ కోసం త్రిష(÷సతిబరజీ)ను ఎంపిక చేశారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా పూర్తి చేశారు. త్వరలోనే అజిత్ - త్రిష కాంబినేషన్‌లో తెరకెక్కించే సన్నివేశాలను షూట్ చేసేలా దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ప్లాన్ చేస్తున్నారు.


# దర్శకుడు హరీశ్ శంకర్ పెద్దమనసు

## - మిస్టర్ బచ్చన్ ఫెయిల్యూర్‌తో 2కోట్లు వాపస్

మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షాక్, మిరపకాయ్ వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను అందుకోలేక పోయింది ఈ చిత్రం. ఇండిపెండెన్స్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాగా.. ఫస్ట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకోవడమే కాకుండా.. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాల వలన దర్శకుడు హరీశ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలస్తుంది. ఈ మూవీ వలన నష్టపోయిన నిర్మాతకు హరీశ్ శంకర్ తన రెమ్యూనరేషన్ నుంచి రూ.2 కోట్లు వెనక్కి ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకుడిగా రూ.10 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు సమాచారం. ఇందులో నుంచే నిర్మాతకు రూ.2 కోట్లు తిరిగి ఇచ్చినట్లు టాక్. అయితే హరీశ్ శంకర్ చేసిన పనికి రవితేజ అభిమానులతో పాటు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది.




# దేవర నుంచి కొత్త పోస్టర్ విడుదల




ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తుంది చిత్రబృందం. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఫియర్ సాంగ్‌తో పాటు సెకండ్ సింగిల్ చుట్టమల్లే పాటలను విడుదల చేయగా.. ఈ రెండు పాటలు యూట్యూబ్‌లో దూసుకుపోతున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ 'దావుడి' సాంగ్‌ను ఈరోజు సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# హేమ కమిటీ రిపోర్ట్ గురించి అడక్కండి:హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య



మలయాళ చిత్రపరిశ్రమలో అవకాశాల పేరుతో 'అడ్జస్ట్‌మెంట్'పై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై తనను ప్రశ్నించవద్దంటూ సింగర్, హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య స్పష్టంచేశారు. తిరువాన్మియూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా ఆమెను మీడియా జస్టిస్ హేమ కమిషన్‌పై ప్రశ్నలు సంధించింది. దీనికి ఆండ్రియా జెర్మయ్య సమాధానమిస్తూ, చిత్రపరిశ్రమలో మహిళల లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై నో కామెంట్స్, ఈ అంశంలో ఎలాంటి ప్రశ్నలు అడగొద్దు' అంటూ కోరారు. నిజానికి ప్రతి అంశంలో ఎంతో బోల్డ్‌గా స్పందించే నటి ఆండ్రియా.. జస్టిస్ హేమ కమిషన్‌పై మాట్లాడేందుకు నిరాకరించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. దేవ షూట్‌పై పూజాహెగ్డే


చివరగా కిసీ కా భాయ్ కిసీ కీ జాన్, సర్కస్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది పూజాహెగ్డే. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ భామ నెక్ట్స్ హై బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న దేవ చిత్రంలో నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ షాహిద్ కపూర్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ డైరెక్టర్ రోషన్ మాథ్యూ దర్శకత్వం వహిస్తున్నాడు.ఈ సినిమాతో బీటౌన్ ఎంట్రీ ఇస్తున్నాడు రోషన్ మాథ్యూ. తాజాగా ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ అందించింది పూజా హెగ్డే. దేవలో తన పార్టుకు సంబంధించి చిత్రీకరణ పూర్తయినట్టు తెలియజేసింది. మా సినిమాలో భాగమైన మీకు, మీ అద్భుతమైన పని తీరుకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ శ్రద్ధ, జ్ఞానం సెట్‌కు జీవం పోసింది. ఈ విషయం సినిమాలో కనిపించనుంది. ఎప్పుడూ మెస్మరైజ్ చేస్తూ ఉండాలని.. ప్రేమతో.. అంటూ ఓ పోస్ట్ షేర్ చేసింది దేవ టీం.






# జనక అయితే గనక విడుదల వాయిదా

దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా' జనక అయితే గనక' విడుదల వాయిదా పడింది.. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. అంబాజీ పేట మ్యారేజ్ బ్యూరో, ప్రసన్నవదనం వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత సుహాస్ హీరోగా నటించగా సంకీర్తన కథానాయికగా చేసింది. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహించారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఇటీవల విడుదల చేసిన సినిమా ట్రైలర్ మంచి ఆదరణను కూడా దక్కించుకుంది. అయితే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. ఈక్రమంలో సెప్టెంబర్ 7న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు విడుదల తేదీని కూడా ప్రకటించి ప్రమోషన్ కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఇదిలావుండగా ఏపీ, తెంగాణ రాష్ట్రాల్లో తుఫాన్ వల్ల వరద భీభత్సం జరగడం, చాలామంది చనిపోవడం, ఇండ్లు మునగడం, తదితర సమస్యలు తలెత్తాయి.



# ది గోట్ కథకు నా పాత్ర్ర చాలా ముఖ్యం : మీనాక్షి చౌదరి

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం ది గోట్ . వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో తమిళం, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సినిమా విడుదల సందర్భంగా మీడియాతో సినిమా విశేషాలు షేర్ చేసుకుంది. ఈ చిత్రంలో నేను మోడ్రన్ యువతి పాత్రలో కనిపిస్తాను. నేను నిజ జీవితంలో ఎలా ఉంటానో.. అంతే సారుప్యంగా, ఫన్నీగా నా క్యారెక్టర్ ఉంటుంది. సినిమాలో ప్రతీ పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుంది. సినిమా కథకు నా పాత్ర చాలా ముఖ్యమైందంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి.పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. ఈ మూవీలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, వీటీవీ గణేశ్, అజ్మల్ అమీర్, మనోబాల ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తుండగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

# విడుదల తేదీ ప్రకటించిన 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 4న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఎదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం.